కుంభమేళా.. ప్రతి అంగుళం నిఘా

డిజిటల్ మహా కుంభ్

- ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా జనవరి 13 నుంచి ప్రారంభం కానుంది. ఈసారి జరుగుతున్న కుంభమేళాను 'డిజిటల్ మహా కుంభ్'గా చెప్పుకోవచ్చు.
- 40 కోట్లకు పైగా జనం తరలివస్తారన్న అంచనాతో భక్తుల భద్రత కోసం వీలైనంత సాంకేతికలను వినియోగిస్తున్నారు. ఇంతవరకు జరిగిన ఏ కుంభమేళాకూ ఇటువంటి సాంకేతికత అందుబాటులోకి రాలేదు. భక్తుల భద్రత దృష్ట్యా కుంభమేళా జరిగే ప్రాంతాన్ని డ్రోన్ల ద్వారా పర్యవేక్షించనున్నారు.
- లైఫ్ సేవర్ బోట్: ఎవరైనా భక్తులు స్నానం చేస్తూ ప్రమాదవశాత్తూ నీటిలో మునిగిపోతే వారిని లైఫ్ సేవర్ బోట్ ద్వారా రక్షించనున్నారు. భక్తులకు ఉచిత వైఫైతో సహా అనేక హైటెక్ సౌకర్యాలు కల్పించనున్నారు.
- డిజిటల్ రైల్వే టికెటింగ్ సదుపాయం: ప్రయాగ్‌రాజ్ జిల్లాలోని రైల్వే స్టేషన్లలో డిజిటల్ రైల్వే టికెటింగ్ సదుపాయం ఏర్పాటు చేశారు.
- స్మార్ట్ కెమెరా నిఘా వ్యవస్థ: ప్రతి అంగుళాన్ని పర్యవేక్షించగలిగేలా 50 వేలకు పైగా భద్రతా సిబ్బందికి ఏఐ ఆధారిత సాధనాలు అందించనున్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేశారు.
- జన సాంద్రత ఆధారిత హెచ్చరిక వ్యవస్థ: అత్యవసర పరిస్థితుల్లో జన సమూహం అదుపు తప్పకుండా చూసేందుకు జన సాంద్రత ఆధారిత హెచ్చరిక వ్యవస్థ అందుబాటులో ఉంది.
- భక్తుల వాహనాలను పార్కింగ్ చేయడానికి పార్క్+ యాప్‌తో అధికారులు భాగస్వామ్యం కుదుర్చుకున్నారు. ఏఐ సాయంతో ప్రభుత్వ పార్కింగ్ స్థలాల్లో ఐదు లక్షలకు పైగా వాహనాలను పార్క్ చేయవచ్చు. ఫాస్ట్‌ట్యాగ్ ద్వారా పార్కింగ్ ఫీజు చెల్లించే సౌకర్యం ఉంటుంది.
- బహుభాషా చాట్‌బాట్ సౌకర్యం: భక్తులు వారి సొంత భాషలో అన్ని వ్యవహారాలు చేసుకునేందుకు వీలుగా యూపీ ప్రభుత్వం 'భాషిణీ యాప్'ను తీసుకొచ్చింది. దీని ద్వారా జాతర ప్రాంతంలో నియమితులైన అధికారులు భక్తుల భాషను సులభంగా అర్థం చేసుకోగలుగుతారు. ఈ యాప్ 11 విభిన్న భాషలకు సహకారిగా నిలుస్తుంది.



నగదు రహిత చికిత్సకు పథకం

- ప్రమాదం జరిగిన తర్వాత గోల్డెన్ అవర్ కాలం (తొలి గంట వ్యవధి)లో బాధితులకు నగదు రహిత వైద్య చికిత్స అందించేలా ఒక పథకాన్ని తీసుకురావాలని జస్టిస్ అభయ్ ఎస్ ఓక్, జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ మసీహ్‌ల ధర్మాసనం కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.
- మోటారు వాహన చట్టం-1988లోని 162(2) సెక్షన్ ప్రమాదం జరిగిన వెనువెంటనే సరైన చికిత్స అందించాలని చెబుతోందని, దీని ప్రకారమే ఈ పథకాన్ని అమల్లోకి తీసుకురావాలని ధర్మాసనం పేర్కొంది.
- వీలైనంత త్వరగా పథకాన్ని రూపొందించాలని, ఈ ఏడాది మార్చి 14 తర్వాత దీనికి గడువు పెంచే అవకాశం లేదని స్పష్టం చేసింది. పథకం వివరాలను మార్చి 21లోగా ప్రమాణ పత్రంతో సహా తమకు సమర్పించాలని పేర్కొంది.
- ఆర్థిక ఇబ్బందుల వల్ల లేదా విధానపరమైన అడ్డంకులతో కీలక సమయంలో చికిత్స ఆలస్యమైతే బాధితులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. కాబట్టి రాజ్యాంగంలోని 21వ అధికరణం ప్రసాదించిన 'జీవించే హక్కు'ను పరిరక్షించాల్సిన బాధ్యత కేంద్రానికి చట్టబద్ధంగా ఉందని ధర్మాసనం గుర్తు చేసింది.

శాసన నిర్మాణంలో ఎవరికి ప్రాధాన్యం?

- ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్లు (నియామకం, సర్వీస్ నిబంధనలు, పదవీకాలం) చట్టం-2023 ప్రకారం చేపట్టిన ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఇతర ఎలక్షన్ కమిషనర్ల (ఈసీ) నియామకాలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లు శాసన నిర్మాణంలో 'న్యాయస్థానం అభిప్రాయం', 'చట్టసభల అధికారం' మధ్య దేనికి ప్రాధాన్యం ఇవ్వాలి, ఎవరు సుప్రీం? కీలకమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.
- ప్రస్తుత వ్యాజ్యాన్ని పరిష్కరించడానికి.. రాజ్యాంగ అధికరణం 141 ప్రకారం సుప్రీంకోర్టు వ్యక్తం చేసిన అభిప్రాయం, పార్లమెంటుకు ఉన్న శాసన నిర్మాణ అధికారాల్లో ఏది సర్వోన్నతం అనేది తేలాల్సి ఉంటుందని ధర్మాసనం అభిప్రాయపడింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం తదుపరి విచారణను ఫిబ్రవరి 4వ తేదీకి వాయిదా వేసింది.
- పార్లమెంటు చట్టం చేసే వరకు సీఈసీ, ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేసే కమిటీలో ప్రధానమంత్రి, లోక్‌సభ విపక్ష నేత, భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) సభ్యులుగా ఉండాలని 2023, మార్చి 2న వెలువరించిన తీర్పులో సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. కేంద్రం తీసుకొచ్చిన 2023 చట్టంలో సీఈసీ, ఈసీల ఎంపిక కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తిని చేర్చలేదని ప్రధాని, కేంద్ర క్యాబినెట్ మంత్రి, విపక్ష నేతను సభ్యులుగా పేర్కొందని పిటిషనర్ల తరపు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వివరించారు.
- ఈ విధమైన కమిటీ కూర్పు వల్ల ఎన్నికల సంఘం ఏర్పాటులో ప్రభుత్వం మాటే చెల్లుబాటు అవుతూ ఎన్నికల కమిషన్ నిష్పాక్షికతను, పారదర్శకతను దెబ్బతీసే అవకాశం ఉందని, ప్రస్తుత సీఈసీ రాజీవ్‌కుమార్ పదవీ కాలం ఫిబ్రవరి 18న ముగుస్తుండటంతో న్యాయస్థానం వెంటనే జోక్యం చేసుకోకపోతే కొత్త చట్టం (2023) ప్రకారమే కేంద్రం నూతన సీఈసీని ఎంపిక చేస్తుందని వివరించారు.

ఇస్రో చైర్మన్‌గా నారాయణన్

- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) నూతన చైర్మన్‌గా వీ నారాయణన్ నియమితులయ్యారు. ప్రస్తుత చైర్మన్ ఎస్ సోమనాథ్ పదవీకాలం 2025, జనవరి 13తో ముగియనుంది. అనంతరం జనవరి 14న నారాయణన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. రెండేళ్ల పాటు చైర్మన్‌గా కొనసాగనున్నారు.
- వీ నారాయణన్ తమిళనాడులోని కన్యాకుమారిలో జన్మించారు.
- ఐఐటీ ఖరగ్‌పూర్‌లో క్రయోజెనిక్ ఇంజినీరింగ్‌లో మొదటి ర్యాంకుతో ఎంటెక్ పూర్తి చేశారు. 2001లో ఏరోస్పేస్ ఇంజినీరింగ్‌లో పీహెచ్‌డీ పూర్తి చేశారు.
- రాకెట్, అంతరిక్ష విమాన లాంచింగ్ టెక్నాలజీలో నైపుణ్యంతో 1984లో ఇస్రోలో చేరారు.
- ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కౌన్సిల్ స్పేస్ ట్రాన్స్‌పోర్టేషన్ ఛైర్మన్‌గా, చంద్రునిపై మనిషిని తీసుకెళ్లే స్పేస్ ఫ్లైట్ మిషన్ నేషనల్ లెవెల్ హ్యూమన్‌రేటెడ్ సర్టిఫైడ్ బోర్డ్ ఫర్ గగన్‌యాన్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు.
- ప్రస్తుతం అంతరిక్షంలోకి శాటిలైట్లను తీసుకెళ్లేందుకు ఉపయోగించే లిక్విడ్ ప్రొపల్షన్ సిస్టమ్ సెంటర్ డైరెక్టర్‌గా ఉన్నారు.
- శాటిలైట్ లాంచ్ వెహికల్స్, అందులో ఉపయోగించే కెమికల్స్, ఎలక్ట్రిక్ ప్రొపల్షన్ సిస్టమ్స్ ఫర్ శాటిలైట్స్, లాంచ్ వెహికల్ కంట్రోల్ సిస్టమ్స్, లిక్విడ్ సెమీ క్రయోజనిక్, క్రయోజనిక్ ప్రొపల్షన్ దశలను ఈయనే పర్యవేక్షిస్తుంటారు.
- ఆదిత్య ఎల్-1, చంద్రయాన్-2, 3లోని చోదక వ్యవస్థల అభివృద్ధికి ఆయన కృషి చేశారు.
- GSLV Mk-II, III వాహక నౌకల రూపకల్పనలో కీలక భూమిక వహించారు.

కరెంట్ అఫైర్స్

22 షెడ్యూల్డ్ భాషల్లో ఈ-శ్రమ్ పోర్టల్

- ఈ-శ్రమ్ పోర్టల్‌ను 'వన్-స్టాప్-సొల్యూషన్'గా మార్చాలనే ఉద్దేశంతో కేంద్ర కార్మిక & ఉపాధి, యువజన వ్యవహారాలు & క్రీడల మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ఈ-శ్రమ్ పోర్టల్‌లో బహుభాషా కార్యాచరణను ప్రారంభించారు. ఈ పోర్టల్ ఇప్పుడు మొత్తం 22 షెడ్యూల్డ్ భాషల్లో అందుబాటులో ఉంటుంది.
- ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ (MEITY) అభివృద్ధి చేసిన భాషిణీ యాప్ 22 భాషలతో ఈ-శ్రమ్ పోర్టల్‌ను అప్‌గ్రేడ్ చేసేందుకు ప్రభుత్వం నుంచి అనుమతులు పొందింది. దీనికిముందు వెర్షన్ ఇంగ్లిష్, హిందీ, కన్నడ, మరాఠీ భాషల్లో అందుబాటులో ఉండేది.
- దేశంలో అసంఘటిత రంగాల కార్మికులకు సామాజిక భద్రత కల్పించడంతో పాటు ప్రభుత్వ ఉపాధి పథకాలను చేరువ చేసేందుకు, దేశవ్యాప్తంగా అసంఘటిత రంగాల కార్మికులను ఒకచోట నమోదు చేయాలన్న ఉద్దేశంతో కేంద్రం 'ఈ-శ్రమ్ పోర్టల్‌ను 2021లో ప్రారంభించింది.
- ఈ-శ్రమ్ పోర్టల్‌ను కార్మిక & ఉపాధి మంత్రిత్వ శాఖ నిర్వహిస్తుంది.
- 2024, డిసెంబర్ 19 నాటికి ఈ పోర్టల్‌లో 30,48,02,313 మంది అసంఘటిత రంగాల కార్మికులు రిజిస్ట్రేషన్ అయ్యారు.
- అసంఘటిత రంగాల కార్మికులకు సంబంధించి సమగ్ర జాతీయ డేటాబేస్ (NDUW)ని రూపొందించడానికి మొత్తం రూ. FY 2019-20 నుంచి FY 2024-25 వరకు 704.01 కోట్లు కేటాయించారు.

పోర్టల్ లక్ష్యాలు

- ఉద్యోగ, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించడం, సులభతరం చేయడం.
- ప్రత్యక్ష నగదు బదిలీలు, డిజిటల్ చెల్లింపుల ద్వారా ఆర్థిక సమ్మిళితత్వానికి ప్రోత్సహించడం.

ప్రయోజనాలు

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాల ప్రయోజనాలను సులభంగా పొందొచ్చు.
- ఈ పోర్టల్‌లో నమోదైన కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే లేదా శాశ్వత వైకల్యం సంభవిస్తే రూ.2 లక్షలు, పాక్షిక వైకల్యంపై రూ.లక్ష బీమా వర్తిస్తుంది.

18వ ప్రవాస భారతీయ దినోత్సవం (జనవరి 9)

- దేశ అభివృద్ధికి ప్రవాసీ భారతీయులు చేస్తున్న సహకారాన్ని గుర్తించాలన్న ఉద్దేశంతో 2003 నుంచి జనవరి 9న ప్రవాస భారతీయ దినోత్సవాన్ని ఏటా విదేశీ మంత్రిత్వ శాఖ నిర్వహిస్తుంది. 18వ ప్రవాస భారతీయ దినోత్సవాన్ని ఒడిశాలో నిర్వహించారు.
- 2025 థీమ్: వికసిత్ భారత్‌కు డయాస్పోరా సహకారం

ప్రవాసీ భారతీయ దివస్ ముఖ్య ఉద్దేశం

- విదేశాల్లో నివసిస్తున్న భారతీయుల విజయాలను ప్రపంచం ముందు తీసుకురావడం. తద్వారా వారి బలాన్ని, ప్రతిభను ప్రపంచం గుర్తించేలా చేయడం.
- ఈ ప్రవాసీ భారతీయ దివస్ పేరుతో ప్రవాసీలు స్వదేశీయులతో కలిసే అవకాశం లభిస్తుంది.

ప్రాముఖ్యత

- ప్రవాసీల కారణంగా భారత్‌లో విదేశీ పెట్టుబడులు పెరుగుతున్నాయి. దీని ప్రత్యక్ష ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై పడుతోంది.
- భారత విదేశాంగ శాఖ లెక్కల ప్రకారం దాదాపు 3.5 కోట్ల మంది భారతీయులు, భారతీయ మూలాలున్న వారు విదేశాల్లో ఉన్నారు. వారిలో 1.8 కోట్ల మంది వారు ఉంటున్న దేశ పౌరసత్వం తీసుకోగా 1.4 కోట్ల మంది భారతీయ పౌరసత్వాన్ని కొనసాగిస్తున్నారు.
- 2024, మే నాటికి ప్రవాస భారతీయులు, భారత సంతతి వారు కలిపి అత్యధికంగా ఉన్న మొదటి 5 దేశాలు: అమెరికా (54 లక్షలకు పైగా), యూఏఈ (36 లక్షలకు పైగా), మలేషియా (29 లక్షలకు పైగా), కెనడా (28 లక్షలకు పైగా), సౌదీ అరేబియా (25 లక్షలకు పైగా).
- అమెరికా దేశ జనాభాలో వీరిది 1.6 శాతం(345 మిలియన్).
- ప్రపంచ బ్యాంకు అంచనా ప్రకారం 2024లో ప్రవాసులు స్వదేశానికి పంపిన మొత్తం రూ.129 బిలియన్ల అమెరికన్ డాలర్లు. ఈ విషయంలో ప్రపంచంలో భారత్‌ది అగ్రస్థానం. గతానికి భిన్నంగా ప్రస్తుతం- గల్ఫ్ దేశాల నుంచి కాకుండా అమెరికా, కెనడా, యూకే, సింగపూర్ లాంటి దేశాల్లో ఉన్నత స్థాయి ఉద్యోగాలు చేస్తున్న వారి నుంచి ఎక్కువ మొత్తం వస్తుంది. ఆరు గల్ఫ్ దేశాల నుంచి 28 శాతం వస్తుండగా ఒక్క అమెరికా నుంచే 23 శాతం వస్తుంది.

మల్లవరపు బాలలత
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ, హైదరాబాద్

విద్య, ఉద్యోగ సమాచారం

ఐఐటీలో...

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 16
- **పోస్టులు:** సీనియర్ మెడికల్ ఆఫీసర్, టెక్నికల్ ఆఫీసర్, జూనియర్ మెకానిక్ తదితరాలు
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** జనవరి 24
- **వెబ్‌సైట్:** https://www.iitb.ac.in

ఎస్‌బీఐలో...

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)లో రెగ్యులర్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 150
- **పోస్టులు:** ట్రేడ్ ఫైనాన్స్ ఆఫీసర్
- **అర్హతలు:** డిగ్రీ ఉత్తీర్ణత. ఐఐబీఎఫ్ ఫారెక్స్‌లో సర్టిఫికెట్‌తోపాటు ట్రేడ్ ఫైనాన్స్ ప్రాసెసింగ్‌లో రెండేండ్ల అనుభవం
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 23
- **వెబ్‌సైట్:** https://sbi.co.in

ఆర్‌బీఐలో..

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 11
- **పోస్టులు:** జూనియర్ ఇంజినీర్
- **విభాగాలు:** సివిల్, ఎలక్ట్రికల్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 20
- **వెబ్‌సైట్:** www.rbi.org.in

పోటీ పరీక్షల ప్రత్యేకం

- యూపీఎస్సీ సివిల్స్ ఇంటర్వ్యూ టిప్స్, టెట్, గ్రూప్-డి : తెలుగు కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

టెట్ ప్రత్యేకం

ఫిజిక్స్

విటమిన్- బి 12లో ఉండే ఖనిజ ధాతువు ఏది?

156. వంటకు ఉపయోగించే గ్యాస్ దేని మిశ్రమం?
1. co, co_2 2. మీథేన్, ఎథిలీన్
3. బ్యూటేన్, ప్రోపేన్ 4. co_2, o_2

157. ప్రపంచ ధరిత్రీ దినం?
1. ఏప్రిల్-21 2. ఏప్రిల్ -22
3. ఫిబ్రవరి-21 4. జనవరి-21

158. జిప్సం నిల్వలు అత్యధికంగా ఉన్న రాష్ట్రం?
1. బీహార్ 2. ఒడిశా
3. ఆంధ్రప్రదేశ్ 4. రాజస్థాన్

159. కింది వాటిలో పరమాణు సంఖ్య 1 కలిగినది ఏది?
1. నత్రజని 2. ఆమ్లజని
3. అమ్మోనియం 4. హైడ్రోజన్

160. నానో గోల్డ్ అంటే ఏమిటి?
1. నానో రూపంలో ఉన్న ప్లాస్టిక్
2. బంగారం గుణాలు కలిగిన నీల స్వర్ణం
3. లోహంగా లేని బంగారం
4. మెరిసిపోతున్న రంగుతో ఉన్నప్పటికీ విద్యుత్ వాహకంగా పనిచేయని బంగారం

161. పురుషుల్లో సెక్స్ సామర్థ్యాన్ని పెంచే ప్రఖ్యాతిగాంచిన ఒక ఔషధానికి దాని కంపెనీ పెట్టిన పేరు వయాగ్రా, దాని రసాయన నామం ఏమిటి?
1. సిల్డెనాఫిల్ సిట్రేట్
2. పాస్ఫో ఐఎస్టెరేస్-5
3. ఫార్మ కాఫిల్ 4. కిల్ సిట్రేట్

162. పదార్థపు నాలుగో రూపంగా శాస్త్రజ్ఞులు దేన్ని అంగీకరించారు?
1. శిలీంధ్రాలు 2. ప్లాస్మా
3. నానో గ్యాస్ 4. మెత్తని స్ఫటికం

163. 2004, జూలైలో ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన మేఘబీజనం కార్యక్రమంలో ఆకాశంలో వెదజల్లడానికి వినియోగించిన రసాయనం?
1. సిల్వర్ అయోడైడ్- సోడియం క్లోరైడ్
2. స్వచ్ఛమైన సోడియం క్లోరైడ్
3. కెంప్లాస్ట్ క్లోరోఫ్లోరైడ్
4. స్వచ్ఛమైన ఇండస్ట్రియల్ ఆల్కహాల్

164. కార్లు, విమానాల్లోని కొన్ని భాగాలు డౌమెటల్ అనే మిశ్రమ లోహంలో తయారవుతాయి. డౌమెటల్‌లో ఉండే అంశాలేమిటి?
1. అల్యూమినియం, మెగ్నీషియం
2. మెగ్నీషియం, జింక్
3. అల్యూమినియం, జింక్
4. ఇనుము, అల్యూమినియం

165. బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు ఏ బట్టతో తయారు చేస్తారు?
1. సిలికాన్ నైట్రేట్, జనపనార
2. మందంగా మిశ్రమం చేసిన పత్తి, నూలు, జనపనార
3. నైలాన్ 4. రాగి, ఉక్కు తీగలు

166. అమ్మోనియం ఏవేవి కలిసిన మిశ్రమం?
1. నత్రజని, ఉదజని
2. ఉదజని, ఆక్సిజన్
3. నత్రజని, ఆక్సిజన్
4. నత్రజని, సోడియం హైడ్రాక్సైడ్

167. విద్యుత్ బల్బులు, కంటి అద్దాల తయారీలో ఉపయోగించే గాజు ఏది?
1. హార్డ్ గ్లాస్ 2. ఫ్లింట్ గ్లాస్
3. లైట్ గ్లాస్ 4. పైరెక్స్ గ్లాస్

168. ఒక వస్తువు అధికంగా బరువు తూగేది?
1. గాలిలో 2. నీటిలో
3. ఉదజనిలో 4. శూన్యంలో

169. కింది వాటిలో ఏది రసాయన చర్య?
1. లెమనేడ్ గ్లాసులో మంచు ముక్క కరిగిపోవడం
2. అత్యధిక వేడిమిలో అల్యూమినియం పాత్ర కరిగిపోవడం
3. బ్లీచింగ్ టీషర్టు రంగును మార్చివేయడం
4. చలికాలంలో కొబ్బరి నూనె గడ్డ కట్టడం

170. ఎరువుగా వాడే అమ్మోనియా మిశ్రమం?
1. అమ్మోనియం కార్బోనేట్
2. అమ్మోనియం ఫాస్ఫేట్
3. అమ్మోనియం సల్ఫేట్
4. అమ్మోనియం క్లోరైడ్

171. సహజ ఇంధనం ఏది?
1. పెట్రోల్ 2. డీజిల్
3. నేలబొగ్గు 4. బొగ్గు

172. విటమిన్- బి 12లో ఉండే ఖనిజ ధాతువు ఏది?
1. ఇనుము 2. మెగ్నీషియం
3. కోబాల్ట్ 4. జింక్

173. పచ్చమాణిక్యం (రూబి), పుష్యరాగం (సఫైర్) లాంటి రత్నాలు వేటి సమ్మేళనాలు?
1. ఇనుము 2. రాగి
3. తుత్తునాగం 4. అల్యూమినియం

174. న్యూట్రాన్లతో పేల్చేస్తే ఉత్పత్తి అయ్యే అణు ఇంధనం ఏది?
1. కఠిన జలం
2. హైడ్రోజన్ సల్ఫైడ్
3. యురేనియం-233
4. యురేనియం డేటింగ్

175. జంతువుల, వృక్షాల శిలాజాల వయస్సును దేనితో కొలుస్తారు?
1. అమ్మోనియా డేటింగ్
2. కార్బన్ డేటింగ్
3. సల్ఫర్ డేటింగ్
4. యురేనియం డేటింగ్

176. 14 క్యారెట్ల బంగారంలో రాగి శాతం ఎంత ఉంటుంది?
1. 58 శాతం 2. 14 శాతం
3. 86 శాతం 4. 42 శాతం

177. దేన్ని 'కృత్రిమ పట్టు' అని కూడా పిలుస్తారు?
1. పాలిమర్స్ 2. రేయాన్
3. ఉన్ని 4. ఫ్రియాన్

178. తేనెలో అధిక భాగం ఉండేది?
1. మాల్టోజ్ 2. ఫ్రక్టోజ్
3. గ్లూకోజ్ 4. సుక్రోజ్

179. మొదటి అణుపరీక్షను భారతదేశం ఏ సంవత్సరంలో జరిపింది?
1. 1951 2. 1961
3. 1974 4. 1984

180. 'మినిమేటా' రోగం కలుగజేసే మూలకం?
1. పాదరసం 2. సీసం
3. కాడ్మియం 4. రాగి

181. అణువు స్ఫటికానికి ఉదాహరణ ?
1. వజ్రం 2. మంచు
3. సోడియం క్లోరైడ్ 4. బంగారం

182. హీలియం ద్రవస్థితిలో ఉండే ఉష్ణోగ్రత?
1. -269^0 C 2. -77^0 C
3. -196^0C 4. -40^0C

183. క్లోరోఫిల్‌లో ఏ మూలకం ఉంటుంది?
1. కోబాల్ట్ 2. ఇనుము
3. మెగ్నీషియం 4. కాల్షియం

184. హాలోజన్ ఆమ్లాల్లో ఏది అతి బలవంతమైన క్షయకరిణి?
1. Hl 2. HCl
3. HF 4. HBr

185. ఫ్రియాన్ అణు సంకేతం?
1. $C_2 F_2$ 2. $CCl_2 F_2$
3. $C_2 F_4$ 4. $(C_2 F_4)n$

186. కింది పదార్థాల్లో ఏది ఘన స్థితి నుంచి వాయు స్థితికి నేరుగా మారుతుంది?
1. NaCl 2. Pb $(NO_3)2$
3. NH_4Cl 4. (NH_4) Cr_2 O_7

187. సాధారణంగా ఒక ఎలక్ట్రో నెగెటివ్ మూలకం పరమాణు అయాన్ అయితే?
1. అది ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ఎలక్ట్రాన్లను కోల్పోతుంది
2. అది అయనీకరించబడుతుంది
3. దాని పరమాణు సంఖ్య పెరుగుతుంది
4. దాని ఎలక్ట్రాన్ల సంఖ్య పెరుగుతుంది



188. కృత్రిమ వర్షం కురిపించడానికి ఏ పదార్థాన్ని మేఘాల్లో చల్లుతారు?
1. పొటాషియం అయోడైడ్
2. సిల్వర్ అయోడైడ్
3. సిల్వర్ నైట్రేట్
4. కాపర్ సల్ఫేట్

189. సిమెంటు దేనివల్ల గట్టిపడుతుంది?
1. నిర్జలీకరణం
2. జల విశ్లేషణ
3. జల సంకలన చర్య, జల విశ్లేషణ చర్య
4. అణుపుంజీకరణం

190. ఎంత భారపు H_2, O_2 ఉంటే వినియోగం ద్వారా 5.6 లీటర్ల O_2ను NTP లో ఇస్తుంది?
1. 17 గ్రా. 2. 8.5 గ్రా.
3. 34 గ్రా. 4. 56 గ్రా.

191. న్యూక్లియర్ రియాక్టర్‌ను విస్ఫోటక దశ నుంచి కాపాడటానికి వాడేది?
1. కాడ్మియం కడ్డీలు
2. కార్బన్ కడ్డీలు
3. భార జలం
4. అల్యూమినియం కడ్డీలు

192. లోహాన్ని కలిగి ఉన్న విటమిన్ ఏది?
1. విటమిన్-ఎ 2.విటమిన్- బి12
3. విటమిన్-సి 4. విటమిన్-డి

193. సబ్బులో ఉండే ప్రధాన అను ఘటకం ఏది?
1. సోడియం స్టియరేట్
2. సోడియం సిట్రేట్
3. పొటాషియం టార్టరేట్
4. సోడియం సాలిసిలేట్

194. కింది వాటిలో ఏది మిశ్రమ లోహం?
1. క్వార్జ్ 2. గ్రాఫైట్
3. డైమండ్ 4. నిక్రోమ్

195. ముడి సామాన్య లవణం ఏ మలినాల వల్ల అర్ద్రాకర్షకమై ఉంటుంది?
1. $CaSO_4$, $MgSO_4$
2. $CaCl_2$, $MgCl_2$
3. $CaBr_2$, $MgBr_2$
4. $CaCo_3$, $MgCO_3$

196. రిఫ్రిజిరేటర్‌లో వాడే రసాయనాల్లో వాతావరణంలోని ఓజోన్ పొరకు ఏది హానికరం?
1. అమ్మోనియా
2. ఫ్రియాన్ వాయువు
3. కార్బన్ డై ఆక్సైడ్
4. నైట్రోజన్

197. సూర్యునిలో శక్తికి మూలాధారం?
1. స్పాలేషన్ 2. రేడియోధార్మికత
3. కేంద్రక విచ్ఛిత్తి
4. కేంద్రక సంలీనం

198. గ్లూకోజు ఒక?
1. క్షయకరమైన చక్కెర
2. క్షయకరం కాని చక్కెర
3. ప్రోటాన్ నుంచి వచ్చినది
4. ఏదీ కాదు

199. డీడీటీలోని క్రిమి సంహారక గుణం కనుగొన్నది?
1. పాల్‌ముల్లర్ 2. స్టాన్లీమిల్లర్
3. టి.హెచ్. మోర్గాన్ 4. టి.ఆర్. మాల్థస్

200. పైరటీస్ రూపంలో ఇండియాలో లభించే ముడి ఖనిజం?
1. అల్యూమినియం 2. బంగారం
3. రాగి 4. ఇనుప ఖనిజం

201. వజ్రం, మరకతం దేనితో చేయబడినది?
1) కర్బనం 2) సిలికా
3) సిలికా, బెరీలియం
4) కర్బనం, బెరీలియం

202. గోబర్ గ్యాస్‌లో ఏది భాగం?
1) మీథేన్ 2) ఈథేన్
3) బొగ్గుపులుసు వాయువు
4) కాల్షియం సల్ఫేట్

203. ఆక్సిజన్ ట్యూబ్‌లో ఏ వాయువును ఆక్సిజన్ లక్ష మిశ్రమంగా వాడుతున్నారు?
1) నత్రజని 2) హీలియం
3) ఆర్గాన్ 4) బొగ్గుపులుసు వాయువు

204. అణురియాక్టర్‌లోని శక్తిని విడుదల చేసే ముఖ్యమైన మూలపదార్థం?
1) యురేనియం 235
2) యురేనియం 238
3) యురేనియం 233
4) ప్లూటోనియం 239

205. సూర్యుడి లోపల మండుతున్న ఇంధనం?
1) బొగ్గు 2) యురేనియం
3) ఆమ్లజని 4) ఉదజని

206. నీటి సాంద్రత ఏ ఉష్ణోగ్రత వద్ద అత్యధికంగా ఉంటుంది?
1) 0^0C 2) 4^0C
3) 20^0C 4) 100^0C

207. ఏ మూల పదార్థానికి పరమాణు సంఖ్య పరమాణు భారానికి సమానంగా ఉంటుంది?
1) ఆమ్లజని 2) నత్రజని
3) హీలియం 4) హైడ్రోజన్

208. వాతావరణంలోని ఓజోన్ పొర దేనివల్ల నాశనమవుతుందని శాస్త్రజ్ఞులు అభిప్రాయపడుతున్నారు?
1) SO_2 2) CO_2
3) పెరాక్సి ఎసిటైల్ నైట్రేట్
4) ఫ్లోరోకార్బన్‌లు

209. భూమి పటలంలో అతి పుష్కలంగా దొరికే మూలకం?
1) కర్బనం 2) ఇనుము
3) నత్రజని 4) సిలికాన్

210. రేడియోధార్మికత లేని మూలకం?
1) హీలియం 2) రేడియం
3) థోరియం 4) యురేనియం

211. వాతావరణంలో ఏ పొర నుంచి రేడియో ప్రసారాలు
1) ఐనో ఆవరణం 2) మీసో ఆవరణం
3) స్ట్రాటో ఆవరణం
4) ట్రోపో ఆవరణం

212. ఎలుకల మందులో సామాన్యంగా ఉండే రసాయన పదార్థం?
1) పొటాషియం సైనైడ్
2) సోడియం నైట్రేట్
3) అమ్మోనియా
4) జింక్ ఫాస్ఫేట్

213. ఎరువుల ద్వారా అందజేసే మొక్కలకు అవసరమైన మూడు మూలకాలు?
1) జింక్, పొటాషియం, ఫాస్ఫరస్
2) పొటాషియం, నైట్రోజన్, ఫాస్ఫరస్
3) నైట్రోజన్, కాపర్, పొటాషియం
4) పొటాషియం, ఫాస్ఫరస్, కార్బన్

**214. కార్బరిల్ కార్బమేట్ అనే భోపాల్‌లో తయారు చేసిన క్రిమి సంహారకంలో